# చిటికెనవ్రేలు ముడుచుకుంది!

వయస్సు వచ్చింది. చదువూ పూర్తైంది.

బెండకాయ, బ్రహ్మచారి ముదర కూడదన్నారు పెద్దలు. "ఇహ వాడికి పెళ్ళి చేయకుండా ఆగడానికి వీల్లేదంటే వీల్లే" దన్నారు పెద్దలంతా కలిసి ఏకకంఠంతో నా పెళ్లి విషయమై ఒక నిర్ధారణ కొస్తూను.

"ఏది ఎలావున్నా ఆ వయస్సులో జరగాల్సిన అందచందాలు అవయస్సులో తీరటం అదో ముచ్చటర్రా" అంది దీర్ఘాలు తీసుకొంటూ మాఅమ్మమ్మ. ఇంతకూ అక్కడ మా నాన్నగారు వగైరా పెద్దలు వుండి పోయారుగాని లేకపోతే ఆవిడగారు "నా పెళ్లికొజుల్లో" అంటూ ఆకాలం సంగతి ఏదో ఒకటి దృష్టాంతం చెప్ప కొచ్చేదేను.

ఇంతా విని మహాబాగో అంది కాబోయే పెళ్ళికుమారుని మనస్సు. ఆపైన 'జరీఖుడ్' అంటూ ఎగిరి గంతేసింది.

మరుక్షణంలో మరో మనస్సు కలుక్కుమంది. ఉవ్వొంగిన వీరరసాలు చప్పగా చల్లారిపోయి నిస్పృహాగా, నిర్జీవంగా కుర్చీలో కూలబడింది కళేబరం.

చిన్నతనం నుంచే అభిరుచులకు నోచిపోయే ఓ అందాల ఆనందరాశిని చూచి, కన్నూ కన్నూ కలిపి, ఈడూ, జోడూ అనుకొని, వివాహం చేసుకుని హాయిగా మలయమారుతంపై తేలిపోతూ మేఘమాలికను మెళ్ళో వేసుకొని. వసంతోద్యానంలో కుహూ కుహూ మనే కోకిల కుహూతంలో స్వేచ్ఛగా విహరించాలనికలలే కన్నాను.

యౌవనభానుడుదయించినా జరజర మింటిపైకి ఎగబ్రాకుతున్నా ఆ వీధిలోనే మొండికడతానని అన్నట్లయే కంటి కగుపించ లేదు. కనీసం కాబోయే పెళ్లికుమార్తైనా సుందరాంగిని జీవిత భాగస్వామినిగా చేసుకుంటానని ఊరట పొందాను. ఆందోళనా పూరితమైన మనస్సుతో కాలేజిని వదిలేస్తూ ఆఖరి ఘట్టాన.

సూర్యోదయమవుతోంది. పచపచలాడే పచ్చగడ్డిపై మంచుబిందువులు సూర్యరశ్మికి తళతళ వెండిలా మెరుస్తూ ఎన్నో ఊహాలను కల్పిస్తాయి. ఆ మంచుబిందువులవలె నా ఊహాలు కూడా కాలక్రమాన అణగి పోతాయి.

అలాగే నాకలలు కలలుగానే మిగిలాయి. పెద్దలవాళ్ళ ప్రయత్నాలు వాళ్ళు చేస్తూ పోతున్నారు. అంతవరకూ మా అబ్బాయికి ఇప్పుడప్పుడే పెళ్ళిచేయ మంటూ, వచ్చిన వారి నందర్ని పంపించేస్తున్న పెద్దలు ఇక ఒక్కొక్క సంబంధాన్నీ తర్జన భర్జనలుచేసి చివరికి అంతస్తుకు సరిపోయిన సంబంధం ఒకదాన్ని ఎంచి పెళ్ళిచూపులకు వెళ్ళి వచ్చారు.

"వియ్యానికైనా, కయ్యానికైనా సమ ఉజ్జీ ఉండాలన్నందుకు చక్కని సంబంధమే తారసపడిందిలే" అన్నాడు భుజా లెగరేస్తూ సంతోషంగా మా మేనమామ.

"పెద్దలదగ్గర్నుంచి పిన్నలదాకా వాళ్ళింట్లో చూస్తుంటే నే వారితో సంబంధం చేసి తీరాలనిపించిందనుకోండి" అన్నారు మా పినతండ్రిగారు.

## కొండపల్లి భాస్కరరావు

"వీటన్నిటినీ మించి ఆపిల్లతండ్రి ఓ పెద్ద వ్యవహారవేత్త. అదృష్టం కాస్త వక్రించిగాని, లేకపోతే ఆయనగారుచేసిన నిష్కళంక ప్రజాసేవకూ, ఆయనగారి తెలివి తేటలకూ ఏ ఆర్థికశాఖామాత్యుడో కావలసింది కాదుటండి," అన్నారు మా నాన్నగారు కాబోయే వియ్యంకుని గొప్పదనమంతా తనదే ఐనట్లు పొంగిపోతూ.

తక్కినవాళ్లు మేమూమాత్రం తక్కువా అనుకున్నారుకాబోలు. వాళ్ళూ చెప్పారు: "లంకంతయిల్లు; గదిగదీ తిరిగిచూసినా ఒక్క రవ్వ గాజులకింతూనా ఏమూలనుంచీ వినపడలేదంటే నమ్మండి" అనీ, "రజస్వల అయిన పిల్లలున్నారంటే తల్లితండ్రులకే కనిపించ"రని ఇత్యాదిగా ఇంకా ఇంకా చాలా రెండురాత్రులు, రెండుపగళ్ళు ఏకధాటిగా చెప్పుకుంటూనే వున్నారు.

ఈ వెళ్ళినవారిలో ఒక్కరైనా నన్ను చేరబిలిచి "కాబోయే నీ అర్థాంగి వుంది చూశావు! రంభలాంటి పిల్ల. చంద్రబింబం లాంటి మొహం. ములక్కాయలాంటి నడుం. వింతసోయగాలతో, వెన్నెల వర్షించినట్టుంటే నవ్వు. ఆపైన, ఆపిల్ల బి. ఏ.-పోనీ కన్నా ఫైనల్-కనీసం తర్డుక్లాసు ప్యాసైంది. పాసు కాకపోతేనేం, ఏదో అంతమాత్రం చదువు వున్నది. ఇహ ఆపిల్ల గొంతెత్తిపాడిందంటే ఆ గానమాధుర్యానికి కోకిలలు సిగ్గుపడాల్సిందేననుకో."

అంటూ మాడుముక్కలు ముచ్చటతీరేలా చెబుతారేమో నని మేఘగర్జనకోసం ఎదురు చూసే నెమలిలా ఎదురుచూసి విసిగివేసారి పోయాను.

ఇంతకూ పెళ్ళికుమార్తెను, ఆవెళ్లిన పెద్దలకే చూపలేదట. అది వారికి ఆచారమే కాదుట. సంబంధం ఖాయపర్చుకొన్న తరువాతనే పిల్లను చూపిస్తారట.

"ప్రాణంబుల్ ఠావుల్ దప్పె" అన్నంత పని జరిగింది ఈవార్త వింటూనే. కాని మావాళ్ళకు చీమకుట్టినట్లయినా లేదు. పైగా సంబంధం స్థిరపరచుకోవటానికి ఘనంగా అన్ని ఏర్పాట్లు ఆరంభించారు.

వాళ్ళ దృష్టిలో పెళ్ళికొడుకు అనే వాడు ప్రధాన అప్రధాన పదార్థంగాను, తదితర లాంఛనాలు, ఏర్పాట్లు వగైరా అప్రధాన, ప్రధాన విషయాలే చాలా ముఖ్యంగాను కనుపించడమే గాక, మాట మాత్రంగనైనా, నాతో నా పెళ్ళి విషయమై సంప్రతించటం చాలా అముఖ్యమైన విషయంగా తోచివుంటుంది.

నిర్మలమైన నీటిలో బెడ్డ విసిరినట్లైంది. మనస్సంతా కలకబారి శాంతి శూన్యమైంది. ఏ పని చేస్తున్నా ఒకటే ధ్యాస. కాబోయే పెళ్ళి కుమార్తె కురూపా? రూపవతా? సజ్జనురాలా? గయ్యాళా? ఎలా తెలుసుకోవటమని మనస్సు తహతహ.

ఓనాటి సాయంకాలం చల్లగాలికి గోదావరిగట్టు చేరాను. గోదావరి నెమ్మదిగా నిండు చూలాలిలా ప్రవహిస్తోంది. ఒడ్డును తాకి తకపకనవ్వి తిరిగి రివ్వున వెనక్కిపోయే చిన్నచిన్న కెరటాలు ఆహ్లాదం చేకూరుస్తున్నాయి. మెల్లగా వీచే పిల్ల వాయువులు చల్లగా సేదదీర్చాయి.

రాత్రి ఎనిమిది గంటలయ్యేసరికి ఆ ప్రాంతమంతా చాలావరకు నిర్మానుష్యమైంది. ఆ చక్కని వాతావరణంలో ఏకోన్ముఖమైన భావాలు సమస్యా పరిష్కార ప్రయత్నంలో లీనమయ్యాయి.

హఠాత్తుగా బుర్రను బృహస్పతి స్పృశించాడు. మనస్సు ఆనందంలో పరవళ్ళు తొక్కింది. ఆవేశం వరదలుగా కట్టలు త్రెంచుకు ప్రవహించింది.



'లేడికి లేచిందే పరుగన్నట్లు, మర్నాడుదయమే అత్తవారింటికి ప్రయాణమై వెళ్ళాను. వెళ్తూనే ఆ ఊరిలో హోటల్లో ఒకగది—అద్దెకు తీసుకొని సామాను గదిలోకి చేర్చి, వెంటనే ప్లాను ప్రకారం వేషధారణ కుపక్రమించాను.

పాపిడిమార్చి తల నున్నగా దువ్వాను. పేంటు విప్పి నిక్కరు తొడిగి అలాంటిదే కమీజువేసుకొని ముక్కుకు కాడ తగిలించాను. బుగ్గదగ్గర పచ్చబొట్టు మాదిరిగా చుక్కపెట్టాను. (కాలేజీ నాటకాలలో ఫస్టు ప్రైజులు తెచ్చిన అనుభవం వృధా కాలేదు) పన్నుకు ఎనామిల్ రంగు పట్టించి హిట్లరు మీసాలను తిరుపతికి పంపించాను.

ఒక్కసారిగా అద్దంలో చూచుకొనేసరికి సరిగ్గా తేడాలేకుండా మా యింట్లో పనిచేసే నౌఖరు కుర్రాడు 'తలుపులు' గాడిలా తయారయ్యాను.

హోటల్ కుర్రాడిచేత అప్పటికే తెప్పించి సిద్ధముగా వుంచిన మామిడిపళ్ళ బుట్టను రిక్షాలో పెట్టుకొని, పెళ్ళివారింటికి వియ్యాలవారి నజరానా తీసుకువెళుతున్న నౌఖరు కుర్రాడులాగా బయలుదేరాను.

పెళ్లివారింటి ముందు రిక్షా ఆగటంతోనే సన్నగా, పొడుగ్గా నిసలయిన కాకిరంగులో మెరిసిపోతున్న పాతిక సంవత్సరాల కుర్రవాడు చటుక్కున చక్కావచ్చి "ఎవరి కోసం?" అన్నాడు.

"మా నాన్నగారు ఇంట్లోనే వున్నారు. వచ్చేవరకూ ఆ బుట్ట అరుగుమీద వుంచు," అన్నాడు వివరాలన్నీ విని.

'ఇంతకూ యీ అవతారం పెళ్ళికుమార్తె అన్నగారా' అనిపించి—అతగాడి దేహచ్ఛాయ మరోమాటు గుర్తుకువచ్చి ఒక్కసారిగా చాలా నీరసం వచ్చింది.

"బాబురావ్వూ! ఎవరూ వచ్చింది?" అంటూ సన్నగా, పొడుగ్గా, చిలకముక్కు రంగులో వున్న ఓ అరవై సంవత్సరాలు గలాయన హుందాగా అడుగులు వేసుకుంటూ వచ్చి ఠీవిగా నిల్చున్నారు, నన్ను ఆపాదమస్తకం పరీక్షచేస్తూ.

"ఇతని పేరు తలుపులుటండి. రాజమండ్రి సంబంధం వారు మామిడికాయలు పంపించారుట" అని కుక్లుప్తంగా ఎరుకపరచాడు బాబూరావు నన్ను.

"అలాగా! అయితే ఆ పళ్ళబుట్ట ఆ అబ్బాయిచేత యింట్లో పెట్టించు" అని పురమాయించా డాయన.

మరదళ్ళ బృందం అచ్చట వున్నట్టుగా అల్లరిచేసి, ఆడించి, కొసరి, కొసరి, తమ అక్క పేరు చెప్పించుకొని, విసిగించి, పాలు తెచ్చి, కుడిపాదం పెట్టించి, గృహప్రవేశం చేయించాల్సిన అత్తారింట్లోకి పళ్ళ బుట్ట నెత్తిన పెట్టుకొని పాదం ఉంచాల్సి వచ్చింది. ఇందుకే కాబోలు కాలతో సవారాయి మొయ్యాలన్నారు పెద్దలు.

ఆయన వెనకాలే వచ్చి సావిట్లో బల్లమీద కూర్చుని సందన్నర ప్రశ్నలు వేసి, తిరిగి తిరిగి జవాబులు చెప్పించుకుని అన్నిటికి "ఉహూ, ఉహూ" అంటూ కూర్చున్నాడు.

ఇంతలోకే గజేంద్రుడి పాలిటి మహావిష్ణువులా వాళ్ళ పాలేరు ఒకడు వచ్చి నన్ను రక్షించి ఉండకపోతే, ఆయన ఇంకా నన్ను ఎన్ని ప్రశ్నలు వేసివుండేవాడో తెలియదు.

వాణ్ణి చూస్తూనే ఆయన "చూడు ముత్యాలూ! ఈ తలుపుల్ని అలా తీసుకువెళ్ళి మనయిల్లూ, గొడ్లచావిడీ, ధాన్యపుచావిడీ అన్నీ చూపించి తీసుకురా" అంటూ పురమాయించి పంపించారు మమ్మల్ని.

అతను నన్ను యిల్లంతా తిప్పి గొడ్లసావిడి దగ్గరకు తీసుకువెళ్ళి జేబులోంచి పాసింగ్ షో సిగరెట్టు ఒకటి తీసిచ్చి "కాల్చండి తలుపులుగారూ!" అంటూ బలవంతంచేసి ఇచ్చాడు. ఆ మాటా యీ మాటా మాట్లాడుతూ మెల్లిగా అమ్మగారిపై సంభాషణ మార్చాను.

లక్ష్మీదేవిలాంటి అమ్మగారుట ఆ పిల్ల బంగారపు బొమ్మట. గుణాల కుప్పట. కాలేజీలో క్లాసు చదువుతుంటట. అంతేదాకా అన్నింటివరకూ హార్మోనియం నేర్చుకొని ఆ పైన పాఠం మానేసిందట.

ఇంతలోకే భోజనాలకు పిలుపువచ్చింది. వంటగది ప్రక్కగావున్న అరుగుమీద వడ్డించారు భోజనం. అక్కడ ఆడవాళ్లంతా చేరివున్నారని వేరే చెప్పటం అనవసరం. ఆ ప్రదేశం వాళ్ళ శ్రీ రాజ్యానికి రాజధానిగాబట్టి కిమ్మనకుండా కూర్చుని

# ★ చిటికినవ్రేలు చురుక్కుమంది! ★

భోజనానికి ఉపక్రమించాము.

వంటగదిలోనుంచి తెరచుకొని ఓ పెద్దావిడ వచ్చి కమ్మనివాసన వెదజల్లే నెయ్యి అన్నం ముంగా చేతినిండా వడ్డించి "సిగ్గుపడకుండా తిను నాయనా" అని హెచ్చరించింది.

వాళ్ళమాటల ముత్యాలు కథనం ప్రకారం అత్తగారు ఆవిడే అయివుండాలి.

"నువ్వు వాళ్ళయింట్లో ఏం పని చేస్తుంటావు నాయనా?" అన్నా రావిడ.

చాలాసేపు నోట మాటరాలేదు. చివరికి "నా రత్నాయిగారితోపాటే వుంటానండి" అన్నాను.

"జీతం ఏమిస్తారు?" మరో ప్రశ్న.

"చిన్నతనంనుంచీ వారి యింట్లోనే పెరిగానండి. తిండీ, బట్ట అంతా వారే యిచ్చి, ఖర్చుకు ఓ పాతికరూపాయ లిస్తారండి" అన్నాను సీరియస్‌గా.

"అబ్బాయి ఎలావుంటాడు? తల్లి తండ్రి మాట వినేరకమేనా?"

'పాపం క్షమించుగాక!' అని మనస్సులో అనుకొని, పైకి "అబ్బాయిగారి కేమండి! మీ మాదిరిగా బాగానే వుంటారండి. తల్లి తండ్రి మాట వినకేమండి! కొంత తిక్క వచ్చినప్పుడు తప్ప" అన్నాను.

ఇలాగే ఆవిడ ప్రశ్నలు అడుగుతుంటే, నెమ్మదిగా జవాబులు చెప్తూనే వున్నాను. ఇంతకూ పెళ్లికూతుర్ని చూసే సాధన ఏమిటా అని మనస్సులో మథనపడుతూనే వుంది. ధైర్యంచేసి, చూపమని అడిగేద్దామా అని అనుకొన్నాను. ఇంతలోనే గాజులు గలగల్లాడాయి. తలుపు ఒక్కసారిగా తెరుచుకుంది. ఒక్కసారిగా ఋల్లో వెయ్యి సంగీత వాద్యాలు పలికాయి. పెరుగుచెంబు నిండు జబ్బని తీసుకొచ్చి మా అత్తగారు నా ముందు నిలబెట్టారు.

"మా అమ్మగారిని చూడవోయి తలుపులూ!" అని హెచ్చరించారు కూడా.

తొణికిస లాడుతున్న యౌవనం. పచ్చని తంగు దేహచ్ఛాయ. ముగ్ధత్వం ఒలికించే విశాల నేత్రాలు. చక్కని గులాబి రంగు క్రేప్ చీర. ఒయ్యారంగా వంటిని వత్తి కంపుల్ని ఎత్తి చూసే పొలిటిక్ట రంగు జాకెట్టు, మెడలో ఒకటంటే ఒకటే నెక్లెస్ మెడపైకెత్తి తన అదృష్టానికి గర్విస్తూ, కవ్విస్తూ చూస్తోంది. ఐతే ఆ పిల్ల కొంత పొట్టిదానా నన్న అనుమానం. ఆషాఢ మాసపు వర్షపు చినుకుల్లాగా, చటుక్కున తొంగిచూసి క్షణంలో మాయమైంది.

"నమస్కారమండి అమ్మాయిగారూ!" అన్నాను "తలుపులు". పిన్నింటి ఏమిటో మర్చిపోతున్న (అసలే, మర్చిపోయిన) పట్నం పిల్లల్ని చూచి విసిగిపోయిన ప్రాణికి, నిగ్గుగా, యిబ్బందిగా, ఎదురుగా నిల్చున్న అమ్మాయిని చూస్తే ముద్దైంది.

అంతే, ఒక అంగలో ఆ పిల్ల, యింట్లోకి వెళ్ళిపోయింది.

"అమ్మాయిగారు బాగున్నారండీ. ఇంతకొక్క లచ్చించేవిలా వున్నారు. మా అబ్బాయిగారు చూస్తే మరి ఒదులుతారటండి. అమ్మాయిగారికి కొంగు పుచ్చుకొనే తిరుగుతారు." అన్నాను. తిరిగి "తలుపులు" తన యజమానిని తల్చుకొని వరవళిగస్తా.

"ఆ! అలాగా!" అన్నారు దీర్ఘం తీసుకొంటూ ఆవిడ. ఒక్కసారిగా ఆ చుట్టు ప్రక్కలనుంచి అనేక కంఠాలు పక పక నవ్వసాగాయి.

భోజనం పూర్తైంది. అత్తగారు బట్టలు పెట్టించుకోమంటూ పదిరూపాయల నోటు యిచ్చారు. మామగారు మరో పదిరూపాయ లిచ్చారు.

తియ్యని తలపుల భారంతో, నిర్మలమైన మనస్సుతో యింటికి వచ్చాను.



ముస్తాబు.

చిత్రకారుడు: వి. వి. సుబ్బయ్య, కడప.

మన సాహసక్రియకు అన్నలు, ఒదినలు అంతా ఆశ్చర్యపోయి చివరికి సంతోషంగా నవ్వేశారు. పెళ్ళికి ఏర్పాట్లన్నీ ఘనంగా జరిగిపోయాయి.

నిశ్చయించిన శుభముహూర్తానికి నిర్విఘ్నంగా వివాహమైపోయింది. వెంటనే పురోహితుడు అరుంధతీ నక్షత్రం దర్శనం చేయించి ఆపైన గృహప్రవేశం చేయమన్నాడు.

తీరా గడపదగ్గరకు చేరేసరికి చిన్నా పెద్దా రకరకాల సైజులలో మరదళ్ళ బృందమంతా హారతిపళ్ళెంతోసహా, హాజరై దారికాశారు. అదేమంటే "పేరు చెప్పందే అడుగు కదపటానికి వీల్లేదంటే వీల్లే"దన్నారు.

"ఎవరి పేరు చెప్పాలండి?" అన్నా అమాయకంగా.

"ఎవరి పేరు చెబితే ఎవరు వూరుకుంటారు గాని, తెలుపులు బావగారూ, మీ శ్రీమతి పేరు మీరే చెప్పండి" అంది ఓగడుగ్గాయి మరదలు.

"హా!" అంటూ నాటకంలో మాదిరిగా మూర్ఛపోవాలనిపించింది, ఒక్కసారి.


"బావగారికి ముక్కుకాడ ఏమైందే? చోద్యం! ఇంకా అదిపెట్టి అక్కకి అడ్డబాస చేయిద్దామనుకొంటున్నాను" అంది ఓ చిన్నారిచిట్టి మరదలు మూతి మూడు వంకరుగా త్రిప్పుకుంటూ, గడ్డంక్రింద చెయ్యి ఆన్చి.

"తిండీ బట్ట యివ్వడమే కాకుండా పై ఖర్చుకు పాతిక రూపాయలిస్తారటే మన తెలుపులు బావగారికి" అంది మరో అరిందా అమ్మాయి.

'తిక్కెక్కుకొచ్చినపుడు ఆయన మనిషి గాదని మొన్నవాళ్ళ తెలుపులు చెప్పనే చెబితే, యింకా అల్లరేమిటే? పాండవతలకి. ఊపోతారా? పోరా!" అని చిన్నాళ్ళ వందర్నీ గదమాయించింది ఓబుద్ధిమంతురాలు.

"వాళ్లతో ఏమిటిగాని, తొందరగా పేర్లుచెప్పేయండి. అవతల పాన్పు సిద్ధంచేసి వచ్చాను. అక్కడ షర్దాగా అక్కకొంగు పట్టుకొని వదలకుండా కూర్చుని బంతులాడుదురుగాని, రండి బావగారూ!" అంది ఒక మరదలు.

సమయంచూచి పాన్పు దగ్గఱ నేను కూడా ఒకటిఅందామనుకొంటూ అంజనేయదండకం పఠించేలోపుగా "హడావుడి పెళ్ళికొడుకు పేరంటాలతో పలాయనంచి తిగించాడన్నట్లు మీకంగారు ఎంతపని చేసిందో చూచారా?" అని మందలింపులు ఆరంభించినట్టయి చిటికెనవ్రేలు చురుక్కుమంది. అదురుబాటుగా "అబ్బా" అనే సరికి ఆడవాళ్ళ కోలాహలంలో హాలంతా దద్దరిల్లిపోయింది. ★



# జింజర్ ఐస్ క్రీమ్ చేయు క్రొత్త విధానము

¼ ఔన్సు బ్రౌన్ అండ్ పాల్సన్ కస్టర్డ్ పౌడర్, 8 ఔన్సులు చక్కెర 1 చెంచాడు జింజర్ ఎస్సెన్సు 1 పైంటు తాజా పాలు, గిలకొట్టిన 2 కోడిగుడ్ల జెన, 4 ఔన్సులు నిలవుంచబడిన అల్లము. కొంచెం పాలలో కస్టర్డ్ పౌడర్‌ను కరిగిపోవునట్లు కలిపి, ఉడకబెట్టి, జెనలో కలుపబడిన కస్టర్డ్ పౌడర్, నిలవుంచబడిన అల్లము (సన్న ముక్కలుగా కోసినది) జింజర్ ఎస్సెన్సు, 2 పెద్దచెంచాల జింజర్ సిరప్, దానిలో వేసి చిలకవలెను. దానిని పొయ్యిమీదుంచి ఆకూడిక చిక్కబడు వరకూ కలుపుచుండవలెను తరువాత క్రింద దింపి వుంచి మరికొంచెంసేపు కలుపవలెను. అది చల్లారినతరువాత ఫ్రీజు చేయవలెను అనగా ఐస్‌క్రీము మిక్సరులోగాని లేక ఫ్రిజిడేరులోగాని పెట్టి ఐస్ క్రీము తయారు చేయవలెను.

## ఆరోగ్యమునకు సులభ సాధనం

పిల్లలందరూ మీగడవంటి, రుచియైన, ఆరోగ్యకరమగు కస్టర్డ్‌ను ఇష్టపడుదురు. అది ఆరోగ్యమును గలిగించు పాలతో నిండియున్నది. బ్రౌన్ అండ్ పాల్సన్ కస్టర్డ్ పౌడర్ శుద్ధమైన కాయగూరలనుండి తయారుచేయబడినట్టిది అని జ్ఞాపకముంచుకోండి. మీరు సరకులను కొనుటకు బజారుకు వెళ్ళినప్పుడు, బ్రౌన్ అండ్ పాల్సన్‌చే తయారుచేయబడిన ఇతర రకముల పదారములైన — రైస్లీ, పేటెంట్ కార్న్‌ఫ్లవర్, బ్లమాంజ్ కోసం చూడండి.




**ఉచిత** ఉల్లాసకరమైన క్రొత్త ఫలహారముల పుస్తకము కోసం దిగువ ఫారమ్‌ను పూరించి పంపండి.

ఆంగ్ల, భాషలోనున్న మీ ఉచిత ఫలహారముల పుస్తకమును దయచేసి నాకు పంపుడు.

నా పేరు.....................................................

నా చిరునామా...............................................

.............................................................

తపాలాఖర్చుల నిమిత్తం 15 నయాపైసల తపాలాబిళ్లలను నేను ఇందుతో జతపర్చియున్నాను

డిపార్టుమెంట్ APW-2 కార్న్ ప్రాడక్ట్స్ కో. (ఇండియా) ప్రైవేట్ లి.
పోస్టు బాక్స్ నం. 994 బొంబాయి—1

కార్న్ ప్రాడక్ట్స్ కో. (ఇండియా) ప్రయివేట్ లి.

ఏజెంట్లు : షార్ప్ అండ్ కో. లిమిటెడ్.,